
చుట్టూ చీకటి. ఆకాశవాణికీ, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకీ రాజీ కుదిరినట్టు కటిక చీకట్లోనే వీధి దీపాలుండవు. గుడిసెలో సంధ్య కొద్దిసేపటి చమురు దీపం వెలుతురు తప్పిస్తే చుట్టూ నిరాశలా కటిక చీకటి పేరుకు పోయుంటుంది.

“భయం వేయదా— చీకట్లో దొరగారి ఇంటికి నేను ఒక్కడినీ—” గుణుస్తున్నాడు నర్సింహులు.

“భయం ఎందుకెహె? పన్నెండు సంవత్సరాలు రాలేదా నీకు? ‘అన్నం పెడతాను రారా!’ అని దేవుడు లాంటి దొరగారు పిలిస్తే వెళ్ళి తెచ్చుకోడానికి ఏం రోగం?...” ఆయాసంగా దగ్గి




ప్రక్కనే ఉన్న ఉమ్మి చిప్పలోకి కాండ్రించి ఉమ్మి, “వెళ్ళరా! వెళ్ళు.. దరిద్రం వెధవల్లారా?...” తిట్లకి లంకించుకున్నాడు సూరయ్య.

నర్సింహులుకు కళ్ళనీళ్ళు తిరిగాయి. తండ్రి తనను ఎప్పుడూగాని తిట్టడు. వారం రోజుల నుండి మంచం ఎక్కి ఊపిరి సలపకుండా దగ్గుతున్నాడు. తనలాంటి దిక్కులేని వాళ్ళ రోగాలకు మందులా? పాడా? తనకి ఎంత జ్వరం వచ్చినా నాటు కషాయం తప్ప మందు మింగలేదు. అసలే సన్నం మనిషి! దగ్గుతో మరీ చీపురు పుల్లలా అయిపోవడం వల్లే తండ్రికి చిరాకు ఎక్కువయి తిట్టాడు. నర్సింహులు, కళ్ళనీళ్ళుకారకుండా జాగ్రత్తపడుతూ చూశాడు. చుట్టూ గుడిసెలో ఒక మూలగా చెల్లెలు ముడగచుట్టుకుని పడుకున్నాది.

“ఊరికే ఆయాసం పడక. నేను పంపిస్తాను కదా!” అన్నది సన్నమ్మ సూరయ్య గుండెల మీద నూనె రాస్తూ.

రెండు రోజుల నుండి గుడిసెలో నిప్పు రాజెయ్యలేదు. టీ నీళ్ళు తప్ప నలుగురికీ ఇతర ఆధారం లేదు.

తల్లి మాటలు విన్నాక నర్సింహులుకు కొత్త బలం వచ్చింది. కప్పుకున్న చీకటి తనని ఏం చేస్తుంది. దొరగారి ఇంటి ముందున్న కుక్కకి నిజంగా తను భయపడి చీకటికి భయపడినట్లు చెప్పుకుంటున్నాడు. యూరియా బస్తా పట్టాతో కుట్టిన పంచి భుజాన వేసుకుని నర్సింహులు మెల్లగా గుడిసెలోంచి బయటపడి రోడ్డెక్కాడు.

“వచ్చే బుధవారం రాత్రి దొరగారింట్లో పెళ్ళి భోజనాలట! ఇంటిల్లిపాటికీ భోజనాలు పెడతారు. ఏదైనా పంచో, పెద్ద కారియరో తెచ్చుకో, సూరయ్యా అన్నారు దొరగారు” అన్నాడు సూరయ్య వారం క్రితం.

రాత్రంతా దొరగారింటికి కాపలాకాసి ఉదయాన్నే వస్తూనే ఆ కబురు చెబుతూ తండ్రి మొహంలో కనిపించిన కాంతి ఇంకా నర్సింహులుకు గుర్తుంది. అయితే ఆ రోజు సాయంకాలానవుతూనే సూరయ్యకి జ్వరం వచ్చింది. రాత్రికి దొరగారింటికి కాపలాకి వెళ్ళాలని ప్రయత్నించి అశక్తుడయి నర్సింహులుతో రాలేనని దొరకి కబురు పంపించాడు. ఆ రోజు లగాయితు వారం రోజులు గడిచినా సూరయ్య స్థితిలో ఏలాంటి మార్పు రాలేదు.

ఆలోచనల్లో నర్సింహులు బంగ్లాగేటు ముందు నిలబడ్డాడు. తెల్లటి బొచ్చు కుక్క ‘టైగర్’ తనని చూస్తూనే కొంప అంటుకు పోయినట్లు గోల మొదలు పెట్టింది. పోర్టికోలో జనం కుర్చీలు వేసుక్కూర్చున్నారు. అద్దాల గుమ్మాల్లోంచి లోపల భోజనం టేబుల్సు మీద పదార్థాలు సర్దడం కనిపిస్తూంది. వాటి గుబాళింపు నర్సింహులు ముక్కు పుటాలకు సోకి రెండు రోజులుగా స్పృహ తప్పిన ఆకలి జూలు విదిలించింది.

ఎవరి హడావుడిలో వాళ్ళున్నారు. నర్సింహులును పట్టించుకున్న వాళ్ళులేరు. నర్సింహులు దొరగారి కోసం పరకాయించి చూశాడు. ఆయన ఎక్కడా లేడు. భోజనాలు చేయడం కోసం అతిథులు క్రమంగా బల్లచుట్టూ చేరి కుర్చీలు ముందుకు లాక్కుని కూర్చుంటున్నారు.

నర్సింహులు ఎన్నడూ జీవితంలో చూడలేని పదార్థాలు! కనీసం చూడగలనని ఊహించలేనన్ని రకరకాల పదార్థాలు!

నర్సింహులుకు ఆకలితో కడుపులో దేవింది. టైగర్‌ని గొలుసుతో కట్టి దొరగారి చిన్నబ్బాయి కాబోలు గేటు తెరిచి గొలుసు చేతిలో పట్టుకుని టైగర్‌ని వెంట బెట్టుకుని షికారీగా రోడ్డు మీదకు వచ్చాడు.

టైగర్ నర్సింహులుకేసి అనుమానంగా చూసి ముందుకి కదిలింది. నర్సింహులు ధైర్యంగా గేట్లోంచి లోపలికి అడుగు పెట్టి పోర్టికోకి ఒక ప్రక్కగా తన తండ్రి రాత్రంతా నిలబడి ఉండే చోటు దగ్గర నిలబడ్డాడు. మొక్కలకు ప్రక్కగా చిన్న మూట కనిపించింది.

రాత్రి దొరగారి బంగ్లా చుట్టూ తిరిగి తిరిగి నడుం వాల్చేందుకు తన తండ్రికి ఉన్న ఒకే ఒక చిరుగుల బొంత అది. దానికి ప్రక్కగా పొడవైన కర్ర ఉంది. అది తన తండ్రి ఆయుధం.

పార్టీ ఘనంగా జరుగుతోందన్న సూచనగా లోపల నుండి నవ్వులూ, కేరింతలూ వినిపిస్తున్నాయి. అద్దాల తలుపుల వెనక ఉన్నవారికి కాలం గడుస్తున్నట్లు తెలియడం లేదు. నర్సింహులుకు మాత్రం గంట గడిచేసరికి నిస్త్రాణగా, కాళ్ళల్లో వణుకుగా కడుపులో జ్వాలగా ఉంది. నిలబడిన చోటనే కూర్చుండి పోయాడు. నిముషాలు దొర్లుతూండే కొద్దీ నర్సింహులుకు లోపలికి వెళ్ళి వాళ్ళతోబాటు కలియబడి తినాలన్న కోరిక బలీయం కాసాగింది.

ఆకలి అతడిని కూర్చుండనివ్వడం లేదు. సత్తువ కూడగట్టుకుని మెల్లగా లేచాడు. గేటు వద్ద అలికిడి అయింది. నర్సింహులు అటు చూశాడు.

దొరగారు తూలుతూ గేటు తడుముకుంటూ

లోపలికి వస్తూ కనిపించారు. దొరగారిని చూసే సరికి నర్సింహులుకి కొత్త బలం వచ్చింది. ఆయన తనను గుర్తు పట్టగలరు.

"అయ్యగారూ!" నర్సింహులు ఎదురు వెళ్ళాడు.

దొరగారు పలకలేదు. నర్సింహులు మరలా పిలిచాడు. దొరగారు పరిశ్రద్ధగా చూశారు. ఆయన తనను గుర్తుపట్టిన జాడ నర్సింహులుకు తోచలేదు. పోర్టికోలో ఉన్న స్తంభానికి చేరగిలబడ్డారు దొరగారు.

"అయ్యాగారూ! నేను . . . సూరయ్య మా నాన్న. . .మంచం మీద నుండి లేవలేక పోతున్నాడు. నన్ను పంపించాడు. తనరు పంపమని చెప్పారట" అన్నాడు నర్సింహులు.

"మీనాన్న. . .ఎందుకు రావడం లేదు?" అడిగాడు దొరగారు.

నర్సింహులు మరలా చెప్పాడు.

'పరేపు రాత్రి నుంచి డ్యూటీకి రమ్మను. ఇంటిని ఎవడు కాస్తాడు?"

'పవిత్రం"

"ఉండు పనిమనిషిచేత పంపిస్తాను" అంటూ దొరగారు గోడ పట్టుకుని మెల్లగా లోపలికి వెళ్ళిపోయారు.

నర్సింహులు కొండంత ఆశతో గుమ్మంలోకి పనిమనిషికోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు. పనిమనిషి రాలేను కానీ నర్సింహులుకు నిద్ర ముంచుకు రాసాగింది. చింకి బొంత మీద తల పెట్టి చూడడంకే వేసి నిద్రలోకి జారిపోయాడు.

ఆకలి తెలియని నిద్ర!

* * *

"అర్ధరాత్రయింది—ఇంతవరకూ అబ్బాయి రాలేదు."

"పరి కట్టి ఇవ్వడం ఆలస్యమయి ఉంటుంది లేవే"

"వెళ్ళి చూసొస్తాను. నాకు చాలా కంగారుగా ఉంది."

"పరు లేవే వాడే స్తాడు. తిన్న తర్వాత తోటలో పడి నిద రోయి ఉంటాడు."

సూరయ్య తన పడ అణుచుకుంటూ అటు తిరిగి పడుకున్నాడు. పన్నమ్మ కొంగుతో కళ్ళదు కుంటూ గుడిసె బయట పతికిలబడి రోడ్డువైపు చూస్తుండి పోయింది.

* * *

"చూశావా? దొరగారికి మన మీద ఎంత ప్రేమో! ఆయన మనసు వెన్నముద్ద. వారం రోజులు సెలవు ఇవ్వడం—ఇన్ని రకాల పదార్థాలు పంపించడం—ఆయన ఋణం తీర్చుకోలేమే పన్నమ్మా!" సూరయ్య గొంతు బొంగురు పోతోంది.

ఇంకా పూర్తిగా తెల్లవారలేదు.

పన్నమ్మ పిల్లల నోళ్ళు కడిగి మూట విప్పి పట్టె చిప్పలలో పదార్థాలు పంచసాగింది. వెజిటబుల్ పలావు జిగురుగా చేతులకు అంటు కుంటోంది. దాంతోబాటు వేసిన బూరెలు మెత్తబడి మసాలా వాసన గుబాయిస్తున్నాయి. పిల్లలు అపురూపంగా తినసాగారు.

మనలో ఆలోచనల్ని ఉద్దీపింప చేసి కార్యోన్ముఖులను చేయని పుస్తకాలు చద వడం వ్యర్థం.

— బల్వర్

సూరయ్య లేచి కూర్చుండి లొట్టలు వేస్తూ కనిపించాడు పన్నమ్మకి.

"నువ్వూ ఎంగిలి పడతావా? నిన్నటివి" అన్నది పన్నమ్మ.

"కాస్త పెట్టు. . .మళ్ళీ రుచి చూడగలమో లేదో. . .అంతకంటే మన బతుక్కి గొప్పవి దొరుకుతాయా?" అనాడు సూరయ్య.

పొట్లంలో ఒక వారగా ఆకు చింపి సూరయ్యకు వడ్డించింది.

"అయ్యా! నిన్న దొరగారు రాత్రి నుంచీ పనిలోకి వచ్చేయమన్నారు" అన్నాడు నర్సింహులు.

"అప్పుడేనా. . ." పన్నమ్మ నూరిగింది.

సూరయ్య మౌనంగా విని వూరుకున్నాడు.

* * * *

"నీసట్టు వీడే కాని. . .ఒళ్ళు పేలి పోతా ఉంటే పనలోకి ఎలా వెళ్తావు?" కసుకుకున్నది పన్నమ్మ.

సూరయ్య గుడిసె బయటి నుండి కదులుతూ "మనికీ రోగాలవా, రొచ్చులవా ఎప్పుడూ ఉండేవేవే. ఇవ్వాల్టికి గడిచింది. రేపటికి ఏమైనా లేకపోతే పిల్లలకి ఏం పెడతాం? దొరగారిని జీతంలో కొంత ముందుగా ఇవ్వమని బతిమాలుకుంటాను" అన్నాడు.

"అబ్బాయిని కూడా తీసుకుని వెళ్ళు. ఎందుకయినా సాయం ఉంటాడు."

"వాడి మొకం!"

సూరయ్య సమాధానంకోసం ఎదురు చూడకుండా రోడ్డెక్కాడు.

"జాగ్రత్త! రాత్రికి వర్షం వస్తాదేమో!"

సూరయ్య ఆకాశంకేసి చూస్తూ రోడ్డు మీద నడవసాగాడు.

ఉత్తరదిశ వల్లటి నుసి పూసినట్టు మబ్బులు కమ్ముతున్నాయి. గాలి చల్లగా ఒంటికి హాయిగా తగులుతోంది. సూరయ్య బంగ్లా గేటు తెరిచి పోర్టికోలోకి నడిచాడు.

డ్రైవర్ కారు తుడుస్తున్నాడు. సూరయ్యని చూచి పలకరింపుగా నవ్వాడు. ఒంట్లో ఎలా ఉందని అడిగాడు. సూరయ్య బాగానే ఉందన్నట్లు తలాడించి, "దొరగారు లేరా?" అన్నాడు.

"ఉన్నారు. బయటికి వెళ్దాం అని చెప్పి ఇప్పుడే లోపలికి వెళ్ళారు" అన్నాడు డ్రైవర్.

తలుపు తెరుచుకుంది. దొరగారు బయటికి వచ్చారు.. సూరయ్య రెండు చేతులూ ఎత్తి నమస్కారం పెట్టాడు. దొరగారు తలాడించి కారు దగ్గరికి వచ్చారు. డ్రైవర్ తలుపు తెరిచి పట్టుకున్నాడు.

సూరయ్య చప్పున పోయిగేటు బార్లా తెరిచి ఉంచాడు.

కారు బయలుదేరి రోడ్డెక్కింది.

గేటు మూసి సూరయ్య పైకి చూశాడు. మబ్బులు కమ్ముకుంటున్నాయి.

'మొక్కలకునీరు అక్కర లేదు' గొణుక్కున్నాడు.

మొక్కల చాటుకుపోయి బొంత మూటను విసుకులు పడని చోటికి సర్ది పోర్టికోలో ఒక మూలగా కూర్చున్నాడు.

గంటలు గడుస్తున్నాయి. సన్నగా తుంపర మొదలైంది. చలిగాలి రివ్వున వీస్తోంది. పోర్టికో అంతా సర్వం. సూరయ్య వరండాలోకి పోయి నిలబడాడు. బొంత తెచ్చుకుని ఒళ్ళంతా ముసగ తీసి కప్పుకున్నాడు. చలికి విపరీతంగా వణుకుతున్నాడు.

ఆకాశం వర్షాన్ని కుండలతో కుమ్మరిస్తోంది. మన్నూ మిన్నూ ఏకమయ్యే లాగా ఆకాశంలో మెరుపులూ, వర్షం . . . . .

వర్షానికి కారిపోయే తన గుడిసె గుర్తురావడం లేదు సూరయ్యకి.

చలికి పళ్ళు పటపటలాడుతున్నాయి. అతని వెన్నులోంచి చలి త్రాచులాగా మెలికలు తిరుగుతూ మెదడులోకి పాకుతోంది. తుఫానుకు వూగిపోయే పడవ లాగా వూగిపోసాగాడు సూరయ్య.

ఆకాశం బోరున కోటిగొంతులతో గుక్కపెట్టి ంకా ఏడుస్తూనే ఉంది.

* * *

కారు హారన్ మోగింది. దొరగారు మత్తుగా తూగుతున్నారు. వెనక సీట్లో చేరగిలబడి డోర్‌కి ఆనుకుని మగతగా కళ్ళు మూసి పడుకున్నారు. డ్రైవర్ తిరిగి హారన్ ప్రమోగించాడు.

ఎక్కడో చచ్చాడు సూరయ్య! విసుక్కున్నాడు డ్రైవర్.

గేటు తెరచుకోలేదు! డ్రైవర్ తిట్టుకుంటూ బోరున కురిసే వర్షంలో డోర్ తెరచుకుని ముందుకి నడిచి గేటుతెరిచి తిరిగి కారును నడుపుకుంటూ పోర్టికోలోకి తీసుకువెళ్ళాడు. వెనక డోర్ తెరిచి దొర గారిని సాయం పట్టి నడిపించుకుంటూ వరండాలోకి వెళ్ళి లైటు వేశాడు.

వరండాలో కుండీలు మునిగే వరకూ నీళు చల్లగా తగిలి జివ్వుమంటున్నాయి. వరండా మధ్య నీళ్ళ మడుగులో కుప్పలాగా సూరయ్య పడి ఉన్నాడు. తల ఒక ప్రక్కగా తిరిగి ఉంది.

అతడి కళ్ళు తెరచుకుని ఉన్నాయి. ఆ గాజు గుడ్లు ఎవరినీ దేన్నీ చూడటం లేదు.

"దొరగారూ!" డ్రైవర్ గొల్లున కేకపెట్టాడు. చెవులు పగిలే కేక! చిన్న పిల్లలు ఉడుకునే భయంకరమైన కేక అది!

దొరగారు ఉలిక్కిపడ్డారు. కళ్ళు తెరిచి చూశారు. ఆయన మత్తుకళ్ళు రవంత చైతన్యం పుంజుకున్నాయి.

అంత సేపు వర్షంలో నిశ్శబ్దంగా చింతచెట్టు లాగా నిద్రపోతున్న భవంతిలో కలకలం చెలరేగింది.

* * *

"ఊరుకో పన్నమ్మా! ఏడిస్తే పుటుకు పోయిన వాళ్ళు తిరిగి వస్తారా? నువ్వే మనసు దిటవు చేసుకోవాలి . . . ."

"మరే! లేకపోతే పిల్లలు తెంగటెల్లిపోరా?"

"శవాన్ని కోశారట. ఎందుకు ఒప్పుకున్నావు?"

"రేపటినుంచి ఎలా బతుకుతావే! దొరగారు నీ మాటు బావికి దాని చూపాలి మరి!"

తన గుడిసె చుట్టూ మూగిన జనాన్నీ, వాళ్ళ



ఆనంద తరంగాలలో
తేలిపోయేటందుకు
చదవండి!

• జి. హేమంత
మధువని ........ 8.00
వెలుగు నీడలు...... 9.00
నేరం ఎవరిది?..... 7.00
జీవనవేల....... 7.00
వాసవి............ 7.00
• కృష్ణ
యాత్ర........... 11.00
పిపాసి.......... 9.00
• శ్యామల
జీవన స్రవంతి....... 6.50
ఏదేశమేగినా...... 6.00

• ఆర్. సంధ్యాదేవి
పచ్చల పల్లకి .....12.00
అగ్నిరేఖ ...... 10.00
మమతల దీపాలు....12.00
అందానికి హారతి..... 11.00
కళ్యాణ బొట్టు...... 9.00
కలెక్టర్ కృష్ణమోహన్..7.00
కన్నీటి కెరటాలు.... 7.00
• యన్నికుల శాలిని
జీవనదీపం ..... ... 8.00
కన్నీటి దీపాలు.... ....9.50
అతకని బ్రతుకులు.... 7.50

నవ్వినా కన్నీళ్ళే! ... మానస ............ 6.00
వందన ..... ....డా॥ సి. శకుంతలాదేవి...... 10.00
కాలయోగంలో జీవన కలశం ..సామవేదుల గీతారాణి..16.00
కన్యకా కళేబరం ... లక్ష్మీరమణి ... ...... 7.00
అనురాగ బంధం ... యన్. రాజేశ్వరి ... .... 8.00
రంగుల స్వప్నం .... అప్పాజీ.... ........ 9.00
తథాగతుని కథ .... యన్. రత్నబాబు...... 7.00

పుస్తకం ధరలో 1 రూపాయికి తగ్గించి M.O.-చేయండి!! •
ఆ 1 రూపాయికి V.P. పెట్టి పోస్టులో పంపగలము! •••

దేవేంద్ర పబ్లిషర్స్
విజయవాడ - 520 002



నవరంగ్ పబ్లికేషన్స్
ఏలూరు రోడ్డు, విజయవాడ - 520 002


ఒడాన్నలన్నీ సన్నమ్మ లెక్క చేయడం లేదు. ఆమె ఎవరినీ పట్టించుకోవడం లేదు. ఆమె కళ్ళు ఎక్కడికి చూస్తున్నాయో ఆమెకే తెలియడం లేదు. చంటి బిడ్డను ఒళ్ళో కూర్చో బెట్టుకుంది. వర్షంలో తల వాల్చిన లత చెట్టులాగా వీడిన కొప్పుతో రాలే కన్నీళ్ళతో తడిసిన చీరతో మౌనంగా రోదిస్తోంది

దొరగారి బంగ్లా తన మొగుడిని బలి తీసుకుంది.

వాళ్ళ ఆస్తినీ, ప్రాణాలనూ కాపాడడానికి తన మొగుడు రాత్రిళ్ళు కాపలా కాసికాసి ఓంటికి తెచ్చుకున్నాడు. తనకి దొరగారు ఎంత యిస్తే తన మొగుడు తనకి దక్కుతాడు? తన పిల్లలకీ తనకీ బతుకులు వెళ్ళదీయడానికి ఎంత యిస్తే చాలుతుంది?

నెలంతా రాత్రిళ్ళు నిద్రమానుకుంటే నూట యాభై ఇవ్వడానికి కటకటలాడుతారు దొర గారు.

సన్నమ్మకి పొద్దెంత గడిచిపోయిందో తెలియ లేదు. ఎవరో చంటి పిల్లను తీసుకుని వెళ్ళి ఎంగిలి పడిందనిపించి పెట్టున్నారు. సన్నమ్మ ఒడిలో తల పెట్టి నిద్రపోతోంది చంటిది.

రాత్రి చాలా భాగం గడిచింది. దూరంగా గూర్ఖా ఈల వేసుకుంటూ నడుస్తున్న చప్పుడు విన్నది సన్నమ్మ. ఉన్నట్టుండి ఆమె ఉలిక్కిపడింది. నర్సింహులు ఎక్కడ? ఉదయం నుంచీ వాడు కనిపించనే లేదు. తన గుడిసెకి వచ్చే పోయే వాళ్ళలో నర్సింహు లున్న జాడే తనకు గుర్తు రాలేదు.

సన్నమ్మకి గుండెల దడదడలాడింది.

వాడు బెజారెత్తి ఎటయినా పారిపోయాడేమో! అసలే పిరికి సన్నాసి!

సన్నమ్మ మనసు జాలితో నిండిపోయింది.

దొరగారు వాడిని ఎక్కడకయినా పంపించారేమో!

సన్నమ్మ చటుక్కున లేచి గుడిసెకి రేకు అడ్డం పెట్టి దొరగారి బంగ్లాకేసి నడిచింది.

• • •

పోర్టికోలో లైటు వెలుగుతోంది. గేటు దగ్గర నిలబడి చూసింది సన్నమ్మ. ఆమెలో దిగులు పొంగు కొచ్చింది. నిన్న రాత్రి తన మొగుడు ఇక్కడే చివరి సారిగా ప్రాణాలతో ఉన్నాడు.

"ఎవరది"? చిన్నగొంతు అయినా కర్కశత్వం పులుముకున్నది.

సన్నమ్మ తెప్పరిల్లింది. ఆ గొంతు తనకి పరిచయం ఉన్న గొంతే!

"అమ్మా! నువ్వా?" అన్నాడు నర్సింహులు గేటు అవతలి నుండి. అతడి చేతిలో కర్ర ఉంది. సన్నమ్మ నిభాయించుకోలేకపోయింది.

"దొరగారిని బతిమాలాను. నాకు ఉద్యోగం ఇచ్చారు. నాన్నది నేను చేస్తానంటే ఆయన మొదట ఒప్పుకోలేదు 'భయపడతావురా' అన్నారు."

"....."

"నాకేం భయం లేదమ్మా! నాన్న తిరిగిన చోటు ఇది! నాన్న తన ఉద్యోగం ఎలా చేసుకునే వాడో నాకు బాగా తెలుసు .... నాకేం భయం లేదమ్మా! నెలకి వంద రూపాయలు ... నిజంగా వంద రూపాయలు ఇస్తారమ్మా!" *